నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,15 నవంబర్ 2024

భారతీయ జనతా పార్టీ ఎన్నికల అవగాహన సదస్సు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ప్రతిపాడు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి ఎన్నికలకు రంగం సిద్ధమైనట్లు కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక షిరిడి నగర్ లో ఉన్న శిరిడినగర్ లో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం సంఘటన పర్వ్(బూత్ స్థాయి ఎన్నికలు)పై అవగాహన సదస్సును రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి మట్ట మంగరాజు అధ్యక్షతన అవగాహన సదస్సును ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా 23 లక్షలు నమోదు చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా జరిగిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో 15 వేల పైచిలుకు పైగా సభ్యత్వాలను ద్వారా నమోదు చేయడం జరిగిందన్నారు.ఇందులో ఒక్క ఏలేశ్వరం మండలంలోని అర్బన్ రూరల్ కలిపి ఎనిమిది వేల పైచిలుకు పైగానే ఆన్లైన్ సభ్యత్వాలను నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రానున్న వారం రోజుల్లో బూత్ స్థాయి ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘటన పర్వ్ (బూత్ స్థాయి ఎన్నికలు) జిల్లా సహాయక కన్వీనర్ కామినేని జయశ్రీ, మండల అధ్యక్షుడు కూరాకుల రాజా, బుక్ ఇంచార్జ్ గొడుగు నల్లబాబు (గరికి నాగు), మండల ప్రధాన కార్యదర్శి బండారు సూరిబాబు, మండల ఉపాధ్యక్షుడు పతివాడ వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనమే నాంది

– జిల్లాలో కలెక్టర్ షణ్మోహన్ సగిలి

కాకినాడ, మేజర్ న్యూస్ : చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైనా పునాది వేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం కాకినాడ మేన్ రోడ్‌లో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, డీఈవో పి.రమేష్ పూలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రసంగించారు. పుస్తక పఠనం అనేది చాలా మంచి అలవాటని, చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవాలన్నారు. రోజు చదివే పాఠ్య పుస్తకాలతో పాటు లోక జ్ఞానం, విజ్ఞానాన్ని కలిగించే పుస్తకాలు చదవడంపై ఆసక్తి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ చిన్నారులకు సూచించారు. రోజు పుస్తక పఠనం చేయడం ద్వారా భవిష్యత్‌కు అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైన పునాది వేసుకునేందుకు మంచి అవకాశం ఉంటుందన్నారు. పుస్తక పఠనాన్ని నిరంతరం కొనసాగిస్తు ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. గ్రంథాలయాలలో అన్నీ రకాల విజ్ఞాన పుస్తకాలు లభిస్తాయని, ఏదైనా ఒక వస్తువు తయారీ విధానం గురించి గాని, గతంలో జరిగిన సామాజిక, చారిత్రక విశేషాలు గురించి గాని, ఎవరైనా గొప్ప వ్యక్తి గురించి పుస్తకం వ్రాయబడి ఉంటే అది కచ్చితంగా గ్రంథాలయంలో ఉంటుందన్నారు. ఇటువంటి మంచి పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞాన సంపదతో పాటు

మానసికాభివృద్ధి పెరుగుతుందని మన పూర్వీకులు ప్రగాఢంగా విశ్వసించేవారని ఆయన తెలిపారు.పుస్తకాలువిజ్ఞాన భాండాగారాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చిన్నారులకు సూచించారు.జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమానికి అయ్యంకి వెంకట రమణయ్య నాంది పలికారన్నారు. పాతూరి నాగభూషణం దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి గ్రంథాలయాల ఏర్పాటుకు ఐదు దశాబ్దాలపాటు కృషి చేశారని ఆయన తెలిపారు. తెలుగులో గ్రంథాలయాల కొరకు అయ్యంకి వెంకట రమణయ్య ఈ గ్రంథాలయ ఉద్యమాన్ని నడిపి, దానిని వ్యాప్తి చేయడం ద్వారా గ్రంథాలయ పితామహుడుగా పేరు పొందారన్నారు. ఆయన తదనంతరం గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి పెద్దలు గ్రంథాలయాలకు ఎంతో కృషి చేశారన్నారు. గ్రంథాలయ ఉద్యమం ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంతో సమాంతరంగా సాగిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమాలకు గ్రంథాలయాలు నిలయాలుగా పనిచేశాయని డీఈవో పి.రమేష్ ఈ సందర్భంగా చిన్నారులకు గుర్తు చేశారు.జిల్లా ఉపవిద్యాశాఖాధికారి నాయిడు వేంకటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పబ్లిక్ సర్వీసు కమిషన్, సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు సంబంధించినవి, ఎన్‌డిఎ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే సర్వీసు ఉద్యోగాలకు సంబంధించి అవసరమైన పుస్తకాలతోపాటు సాహిత్యం, సంస్కృతం, నవలలు, భక్తి, విద్య, ఆరోగ్యం, చరిత్ర తదితర రకాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, కావున గ్రంథాలయాలను అందరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీఎల్ఎన్ఎస్. వర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థఆధ్వర్యంలో అన్ని శాఖ గ్రంథాలయాలలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు ఈ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ విశిష్టతను ప్రజలకు తెలియజేయడం వివిధ కార్యక్రమాలుచేపట్టడం జరిగిందన్నారు. తొలిరోజు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ పోటీలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఇన్చార్జి ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్, సిబ్బంది డి.రవి కుమార్, ఎ.వి.ఎస్.నాగేంద్ర కుమార్, ఎస్.రాజు, టి.వీర్రాజు, జి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొండచిలువ కనబడడంతో భక్తుల భయాందోళన

కొవ్వూరు,మేజర్న్యూస్ : కొవ్వూరు పట్టణంలోని గోదావరి నది తీరం ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఘట్టం నందు వేంచేసి ఉన్న శ్రీ కాశీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం భోజనశాల ప్రాంగణంలో కొండచిలువ కనబడడంతో భక్తులు భయాందోళన చెందారు. ఆలయ నిర్వాహకులు అప్రమత్తలతో పోలీసు లకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విశ్వం అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించడంతో రంగంలోకి దిగిన అటవీ శాఖ సిబ్బంది స్నేక్ హెల్పర్ ఈశ్వర్ చాకచక్యంతో కొండచిలువను పట్టి సంచులో బంధించారు. గురువారం అటవీ ప్రాంతంలో కొండచిలువను వదిలివేయడం జరుగుతుందని అటవీ శాఖ అధికారి రాజేష్ తెలిపారు. కొండ చిలువను చూసేందుకు బారులు తీరిన ప్రజలను అప్రమత్తం చేసి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి కొండచిలువను పట్టుకోవడంలో చొరవ చూపిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విశ్వంకు స్థానికులు అభినందనలు తెలిపారు.

విద్యార్థుల విజ్ఞానార్తిని తీర్చేవి గ్రంథాలయాలు

కాకినాడ, మేజర్ న్యూస్ : విద్యార్థులను సృజనాత్మకంగా, గుణాత్మకంగా తీర్చిదిద్ది వారిలో విజ్ఞాన తృష్ణ తీర్చేవి గ్రంథాలయాలని కాకినాడ జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఎన్.వెంకటేశ్వరరావు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో గురువారం ఉదయం ప్రారంభ సభకు ఆయన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు అంగర గోపాలకృష్ణ (కృష్ణశ్రీ) పాల్గొన్నారు. అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల,గిడుగు, పాతూరి వంటి మహనీయులు గ్రంథాలయోద్యమాలు, త్యాగాల ఫలితమే గ్రంథాలయాలు అని, ఆతరం నాయకులు సేవలను గురించి విద్యార్థులకు కృష్ణశ్రీ వివరించారు. శాఖాగ్రంథాలయాధికారిములం పాక శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయం సేవలు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. తొలుత సరస్వతీ దేవి,జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు అతిథులు పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన కావించారు. గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ సభలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠకులు పాల్గొన్నారు.

కెసిబిఎస్‌లో సహకార వారోత్సవాలు

కాకినాడ,మేజర్న్యూస్ : ది కాకినాడ కో–ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ (కేసిబిఎస్)లో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. కేసిబిఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి కార్యదర్శి, డైరెక్టర్లు, ఉద్యోగులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ చీమలకొండ గంగాధరం తొలుత మాట్లాడుతూ సహకార వ్యవస్థ ప్రయోజనాలను వివరించారు. కేసిబిఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు మాట్లాడుతూ సహకార రంగంలో కొనసాగుతున్న కేసిబిఎస్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి ఎంతో విజయవంతంగా నడుస్తోందన్నారు. సహకార వ్యవస్థ మరింత బలోపేతం చేసే దిశగా కేసిబిఎస్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. సమావేశంలో కేసిబిఎస్ డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకటరమణ, కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, ఓబిలిశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, కేసిబిఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'డా.మోహన్స్'లో ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక మోహన్ డయాబెటిస్ స్పెషలిస్ట్ సెంటర్ ఆసుపత్రిలో డాక్టర్ వెంకట భవేష్ ఆధ్వర్యాన ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం పురస్కరించుకొని సెంటర్ హెడ్ జయప్రదీప్ రాజు అధ్యక్షతన డయాబెటిస్‌పై అవగాహన మరియు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైనవారికి మందులు, రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగాడాక్టర్ డాక్టర్ వెంకట భవేష్ మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవం మధుమేహానికి సంబంధించిన థీమ్‌పై దృష్టి పెడుతుందని, మధుమేహం అనేది చాలా వరకు నివారించదగిన మరియు చికిత్స చేయగల నాన్–కమ్యూనికేబుల్ వ్యాధి, ఇది ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతోందన్నారు. మధుమేహం నివారించబడదు కానీ ఇన్సులిన్ ఇంజెక్షన్లతో నిర్వహించవచ్చు. కవర్ చేయబడిన అంశాలలో మధుమేహం మరియు మానవ హక్కులు, మధుమేహం మరియు జీవనశైలి, మధుమేహం మరియు ఊబకాయం, వెనుకబడిన మరియు బలహీనమైనవారిలో మధుమేహం మరియు పిల్లలు మరియు కౌమారదశలో మధుమేహం ఉన్నాయి. ప్రచారాలు ఏడాది పొడవునా కొనసాగుతుండగా, ఆరోజు ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టినరోజును సూచిస్తుంది, అతను చార్లెస్ బెస్ట్‌తో కలిసి 1922లో ఇన్సులిన్‌ను కనుగొనడానికి దారితీసిన ఆలోచనను మొదటగా రూపొందించబడిందని తెలియజేశారు. అంతేకాక తమ ఆసుపత్రిలో డయాబెటిక్‌కి కావలసిన అధినాత టెక్నాలజీతో మధుమేహానికి ట్రీట్మెంట్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ఎనభై మందికి వైద్య సేవలందించారు. అనంతరం ప్లెకార్డ్లతో ఎస్పీ ఆఫీసు నుండి భానుగుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందు రమేష్, భవానీ, రవితేజ,అలేక్య,కీర్తి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట సావిత్రి నగర్ నుంచి బాలాజీ పేట వరకూ ఆక్రమణల తొలగింపుకై విస్తృత స్థాయిలో పరిశీలన

– ఆవ కెనాల్‌లో డిసిల్టేషన్ పనుల పరిశీలన
– క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి డ్రైయిన్స్, రహదారుల ఆక్రమణలు తొలగించాలి – కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం రూరల్,మేజర్న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో డ్రెయిన్స్, రహదారులు, అంతర్గత రహదారులపై ఉన్న ఆక్రమణలని తొలగించే కార్యక్రమాన్నీ తక్షణం చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు.గురువారం సాయంత్రం హుకుంపేట, బాలాజి పేట ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ఆవ డ్రెయిన్ పరిధిలోని 6.39 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికావడం గుర్తించామన్నారు. ప్రతి సారి భారీ వర్షాలు, వరదలు తదితర ప్రకృతి విపత్తుల సమయంలో రాజమహేంద్రవరం నగరం, చుట్టూ పక్కల గ్రామాలు ముంపుకు గురి కావడం జరుగుతోందనీ పేర్కొన్నారు. ముంపు సమస్య నివారణ చర్యలలో భాగంగా అక్రణలను తొలగించడం, డ్రెయిన్స్ క్రమబద్ధీకరణ, సిల్ట్ తొలగింపు తదితర పనులనుఇప్పటికే చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో పర్యటించి పలువురికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన అనధికార కట్టడాలను తొలగించడం జరుగుతోందని అన్నారు. ఆవచానల్‌కి చెందిన డ్రెయిన్ ఆక్రమణలు విషయంలో అధికారులు క్షేత్ర స్థాయిలో మరోదఫా సమన్వయ శాఖల అధికారులతో పర్యటించి ఆక్రమణల నిర్ధారణ చేయాలన్నారు.టింబర్ డిపో,సిద్ధార్థ స్కూల్ప్రాంతం,బాలాజి పేట ప్రాంతాల్లో విస్తృతస్థాయిలో కలక్టర్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధార్థ స్కూలుకు చెందిన భవనాలను 21 అడుగులు వెనక్కు తరలించి విషయం అధికారులు కలెక్టరు దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలియచేశారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో డ్రైనేజీ,రహదారుల ఆక్రమణపై దృష్టిపెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ పర్యటనలో కలక్టర్ వెంట రూరల్ ఎంపిడిఓ డి శ్రీనివాస్‌రావు,రాజమహేంద్రవరం రూరల్ తహసీల్దార్ కుమార్ ,ఇన్చార్జి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎమ్. నాగలత, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోను గిరిజన విద్యార్థులు రాణించాలి

– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం, మేజర్న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోను నైపుణ్యాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిని బంధపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఐదుగురు గిరిజన బాలురు జాతీయస్థాయిలో,రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ప్రాజెక్ట్ అధికారి వారిని విద్యార్థులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈనెల ఎనిమిదో తారీకు నుండి పదో తారీకు వరకు రాష్ట్రస్థాయి ఆటల పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా బందపల్లి గిరిజన సంక్షేమశాఖ బాలురు పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొని 12 గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్ తీసుకువచ్చి ఏజెన్సీ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన విజేతలు కె.సర్విన్‌బాబు దొర, కె.లోకేష్ దొర, కె.కళ్యాణరావు, సిహెచ్. వరుణ్ తేజ, కె.దినేష్ కుమార్ లకు ప్రాజెక్ట్ అధికారి అభినందనలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈఐదుగురు విద్యార్థులలో ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయిలో ఢిల్లీ, మహారాష్ట్రలో ఆటల పోటీలలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ తరఫున సిహెచ్ కళ్యాణ్‌రావు, కె.సర్విన్ బాబు దొర, కె.లోకేష్ ద్వారా ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల తరఫున పాల్గొని గోల్డ్ మెడల్లు సాధించడం జరిగింది.ఈగోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులందరికీ క్రీడల్లో ఇంకా నైపుణ్యం పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచే విధంగా అన్ని ఆశ్రమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడల్లో దృష్టి పెట్టే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని అన్ని ఆశ్రమ పాఠశాలలో పిఇటిలు, పీడీలు విద్యార్థులకు ఈ క్రీడల్లో మక్కువ ఉన్నదో వెలికితీసే విధంగా తగు చర్యలు తీసుకొని క్రీడలకు ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ తరఫున జాతీయస్థాయిలో గిరిజన విద్యార్థులు పాల్గొని విధంగా ఐటీడీఏ ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో బంధపల్లి ప్రధానోపాధ్యాయులు యం.శ్రీరాములు, పిడి కె.తిరుపతిరావు, యం.కరుణ విలాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య మహిళా కళాశాలలో వ్యాసరచన పోటీలు

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14వ తేదీన బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురష్కరించుకుని ఈనాటి రోజును ప్రత్యేక పర్వదినంగా జరుపుకుంటాము. జవహర్‌లాల్ నెహ్రూ గారిని బాలలు 'చాచా నెహ్రూ' అని పిలుచుకుంటారు. రేపటి తరాలకి మంచి బాటలు వేయటానికి బాలలు మరియు యువత పునాదిగా నిలుస్తారు అని పేర్కొన్నారు. ఆదిత్య మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినులకు మహనీయుడి జీవిత చరిత్రను తెలియపరిచే రీతిలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని చాచా నెహ్రూ అనేవారు. రేపటి దేశ పురోగతికి నేటి బాలలే పాటుపడతారని ఆయన నమ్మారు అని తెలిపారు. వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన ప్రథమ సంవత్సరం విద్యార్థినులు యమ్. సమత మరియు పి.రిత్విక్‌లను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, మాట్లాడుతూ దేశం కోసం ఎన్నో సేవలు చేసిన, త్యాగాలు చేసిన భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజున బాలల దినోత్సవంగా జరుపుకుంటాము. అందుకు ప్రత్యేక కారణం ఆయనకు పిల్లలతో వున్న అవినాభావ సంబంధం, ఇష్టం ఒక కారణం అని తెలిపారు.ఈ కార్యక్రమములో పాల్గొన్న ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం చిత్రపటాలు ఆవిష్కరణ

– చిత్రపటాలు ఆవిష్కరించిన పీఠాధిపతి ఉమర్ ఆలీషా

పిఠాపురం, మేజర్ న్యూస్ : మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, ఆంధ్ర అన్నపూర్ణంగా పేరుగాంచిన డొక్కా సీతమ్మ చిత్రపటాలను విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా ఆవిష్కరి ంచారని, ఆ చిత్రపటాలను చంద్రశేఖర్ హాస్పటల్ అధినేత చంద్రశేఖర్ కొనుగోలు చేశారని ఏ టు జెడ్ వాలంటీర్ సారా శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సారా శేఖర్ మాట్లాడుతూ... గొప్ప వ్యక్తుల చిత్రపటాలను పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఆవిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానన్నారు.ప్రముఖుల యొక్క జీవిత చరిత్రలు, చిత్రపటాలు నేటి తరం విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ చిత్రపటాలను ప్రతి పాఠశాలకు తీసుకువెళ్లి విద్యార్థుల ఎదుట ప్రదర్శిస్తామన్నారు. అతి తక్కువ ధరకే వారికి అందిస్తామని తెలిపారు.

పల్లె పండుగ పనులు పరిశీలించిన డ్వామా పిడి వెంకటలక్ష్మీ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ పనులను గురువారం కాకినాడ జిల్లా డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మీ పరిశీలించారు.

ఈ సందర్భంగా మండలంలోని చదలాడ గ్రామంలో వేస్తున్న రోడ్డు పనులను ఆమెపరిశీలించి, పలు సూచనలు చేస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఆమె వెంట పంచాయతీరాజ్ డిఇ రామకృష్ణయ్య, జెఇ శ్రీనివాసరావు, ఎన్‌జిఎన్ఆర్ఇజిఎస్ జెఇ సతీష్ కుమార్, ఇన్‌చార్జి ఎపిఓ సుదీర్, తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై తహశీల్దార్ కార్యాలయంలో వినతి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ప్రజాపోరులో భాగంగా గురువారం పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ కాంతారావుకు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసాయని, ధరలు విపరీతంగా పెరిగాయని, కరెంటు ఛార్జీలు ప్రజలపై వేశారని, భవన నిర్మాణ కార్మిక రంగంను కుదేలు చేశారని, పెద్దాపురం కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను ఏరియా హాస్పటల్‌గా మార్చాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, సిరపురపు శ్రీనివాస్, దారపురెడ్డి కృష్ణ, పెంటయ్య, గిగట్ల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిపి డిపిపై శిక్షణా తరగతి - పాల్గొన్న ఎంపిడిఓ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ డి.శ్రీలలిత అధ్యక్షతన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025-26 తయారీ విధానంపై శిక్షణా తరగతి నిర్వహించారు. గ్రామ సభ, వార్డు మహిళా బ్లాక్ సభ, జిల్లా సభల ప్రాముఖ్యత, ఆర్థిక సంఘం నిధులు, నిధుల కేటాయింపు, రీసోర్స్ ఎన్వలప్ కన్‌వర్జెన్స్ మరియు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఈ గ్రామ్‌లో జిపిడిపిని అప్‌లోడ్ చేయు విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇఓ & పిఆర్‌డి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులకు టిఓటిలుగా ఎండిఎంకె సావలి, యు.భార్గవ్, తదితరులు వ్యవహరించారు.

ఉత్తమ లక్ష్యంతో శ్రద్ధగా చదవాలి..

- కష్టపడి చదివితే అనుకున్న ఫలితాలను సాధిస్తాం.
- ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు
- జిల్లా జడ్జి గంధం సునీత

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : విద్యార్థుల విద్యాభ్యాస దశ నుంచే లక్ష్యాన్ని ఎన్నుకుని కష్టపడి చదివితే అనుకున్న ఫలితాలను సాధించి భవిష్యత్తులోఉన్నతశిఖరాలను అదిరోహిస్తాని జిల్లాప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక కోటిపల్లి సెంటర్‌లో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా జడ్జి గందం సునీత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీమతి గందం సునీత, న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు,డిఈఓ కె.వాసుదేవరావులు భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళు లర్పించారు. విద్యార్థులందరికీ బాలల దినోత్సవ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ "కలలు కనండి వాటినిసాకారం చేసుకోండి "అన్న అబ్దుల్ కలామ్ గారి మాటలు స్ఫూర్తి గా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలను కల్పించిందని, ప్రతి విద్యార్థి వాటిని సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని ఈస్థాయికి చేరుకున్నానని ఇప్పుడున్న వసతులు అప్పట్లో ఉండేవి కావని అయినా లక్ష్యంతో పట్టుదలతో చదివి ఈ స్థితికి చేరుకున్నానన్నారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని పట్టుదలతో చదివి ఉన్నతికి రావాలని ఆకాంక్షించారు..న్యాయ పరంగా సమస్యలు పరిష్కరించే దిశగా ప్రజలకు అవగాహన కల్పించడంలో జిల్లాలోను, రాష్ట్రంలో హైకోర్టు, దేశంలో సుప్రీంకోర్ట్‌ఆధీనంలో న్యాయ సేవాధికారం సంస్థలు ఉంటాయన్నారు. మనమందరం జాతీయ గీతాన్ని ఆలపించేటప్పుడు దేశంపట్ల గౌరంతో స్ఫూర్తిదాయాకంగా ఉండాలన్నారు. మన గురించి వెనుక మాట్లాడేవారు ఎప్పుడు వెనుకనే ఉంటారని, మంచి అయినా చెడు అయిన మన ముందు మాట్లాడేవారే మన శ్రేయోభిలాషులని అన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని పాజిటివ్ గా తీసుకోవాలని నెగిటివ్ అనేది దగ్గరకు రాకుండా జాగ్రత్త పదాలన్నారు. భవిష్యత్ గురించి కలలు కనడం ఒక్కటే కాదు వాటిని సాధించు కొనే వరకు పట్టుదలతో ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి ఒక్కటి క్రమం తప్పకుండా అభ్యాసం చేసి లక్ష్యాన్ని సాధించాలన్నారు. జీవితంలో కష్టపడినదానికి ఫలితం వచ్చినా.. రాకపోయిన అక్కడితోనే ఆగిపోకూడదని లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదతో కృషి చేయాలని విడిస్యార్థులకు సూచించారు. జిల్లా పాఠశాల విద్యాశాఖా ధికారి కే వాసుదేవరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయినుంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, విలువలతో కూడిన భావనలతో నేటి బాలలే రేపటి ఉత్తమ విద్యా వేత్తలుగాఎదగాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు సత్ ప్రవర్తన నేర్పాలన్నారు. పోజిటివ్ దృక్పదాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్ మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో విజేతలు గా నిలిచిన 33మందికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మెడల్స్, సరిఫికెట్స్ జిల్లా జడ్జి సునీత చేతుల మీదుగా పంపిణీ చేశారు. జిల్లా విద్యా శాఖా ధికారి కె వాసుదేవరావు, అర్బన్ రేంజ్ డిఐ బి. దిలీప్ కుమార్, సిఆర్‌ఎమ్‌టి జయంతి శాస్త్రి, కుమారిలకు న్యాయ సేవాధికార సంస్థ ప్రశంసా పత్రాలను జిల్లా జడ్జి సునీత చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి కె ప్రకాష్ బాబు, అర్బన్ రేంజ్ డి ఐ. బి దిలీప్ కుమార్, అర్బన్ ఎమ్ ఈ వో -2 రమా రజని, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బివి శారదాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

చింతూరు,మేజర్‌న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని భాస్కర విద్యానికేతన్ పాఠశాల నందు గురువారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చిరసాని వేణుగోపాలరావు మాట్లాడుతూ బాలల దినోత్సవం ప్రత్యేక నవంబర్ 14వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం జరుపుకుంటారని, నెహ్రూకి బాలలంటే ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు, ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి కరస్పాండెంట్ వేణుగోపా లరావు బహుమతులు బహుకరించారు. ప్రిన్సిపాల్ టీజి సుధాకర్ మాట్లాడుతూ నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో అక్డమిక్ కోఆర్డినేటర్ చిరసాని త్రివీణ తదితరులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీల్లో టీడీపీ సభ్యత్వ నమోదు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : దేవీపట్నం మండలం ఇందుకూరు1, మంటూరు, ఏనుగుల గూడెం, అగ్రహారం ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజవర్గం పరిధిలోని దేవీపట్నం మండలం ఇందుకూరు1, మంటూరు ఆర్ అండ్ ఆర్ కాలనీ లలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయ భాస్కర్ ఆదేశాలు మేరకు మండల పార్టీ ప్రెసిడెంట్ మరిసెట్ల వెంకటేశ్వరరావు (బుజ్జి) నేతృత్వంలో నియోజవర్గం మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్ (పండు) ఆధ్వర్యంలో ఇందుకూరు1, మంటూరు, ఏనుగుల గూడెం, అగ్రహారం ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఒక్కరోజులోనే 123 సభ్యత్వాలు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్ (పండు) మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి మరణం సంభవించినప్పుడు మట్టి ఖర్చులు పది వేలు, ఐదు లక్షల రూపాయలు ప్రమాద భీమా వస్తుందని దానితోపాటు ప్రభుత్వం ఇచ్చే చంద్రన్న భీమా 10 లక్షల రూపాయలు మొత్తం 15 లక్షల రూపాయలు అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి రాచ శ్రీనివాస్‌రెడ్డి, చెదల వరలక్ష్మి, తెలుగుదేశం కార్యకర్తలు చెదల శ్రీనివాసరెడ్డి, కత్తుల కృష్ణరెడ్డి, కెచ్చెల రమణ రెడ్డి, చెదల కిరణ్ రెడ్డి, బోళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

- జిల్లా పరిషత్ పాఠశాలలో నెహ్రూ జయంతి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల పాఠశాల నందు నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మ ణ్యం ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజే శారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహి ంచాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది, విద్యార్థినిలు ఉన్నారు.అలానే జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నెహ్రూ జయంతి (బాలల దినోత్సవం) సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి గోపాలకృష్ణ, పాఠశాల ఛైర్మన్ ఎం శ్రీనివాస్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకు న్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులుచప్పా సత్యన్నారాయణ మూర్తి,సత్యంబాబు, కొండబాబు ,పాల్ బాబు, నాగేశ్వరరావు, పోసి బాబు,వెంకటరమణ అప్పారావు,వరలక్ష్మి, తదితరులు వున్నారు.

ప్రణాళికలు కొరకు అధికారులతో సమావేశం

రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ : 2025-26ఆర్థికసంవత్సర ప్రణాళిక లు తయారు చేయుటకు మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో గురువారం సమావేశం నిర్వహించారు.

స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలు నందుఎంపీడో యాదగిరిశ్వరరావు ఆదర్యంలో నిర్వహించిన సమావేశంలోబీపీడీపీ , జీపీడీపీ ప్లాన్ కోసం ఒకరోజు ట్రైనింగ్ క్లాస్ పెట్టి వివరించడం జరిగింది.ఈట్రైనింగ్ క్లాసులకుఈఆర్‌డి, మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రత్నరాజు,సిడిపిఓ దేవమణి, పంచాయతీ కారదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

104 ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ : ఏపిలో 104ఉద్యోగులుగా 16ఏళ్ల నుండి ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్న తమ ను గత వైసిపి ప్రభుత్వం అరబిందో యాజ మాన్యమునకు అప్పగించిన నాలుగున్నర ఏళ్ల కాలంలో డ్రైవర్, డి.ఈ.ఓ.లుగా పనిచేస్తున్న తాము అనేక ఇబ్బ ందులు ఎదుర్కోంటు న్నామని వెంటనే తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పించి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగస్తులు శ్రీనివాస్, కనరాజు,సతీష్‌మాట్లాడుతు ఇతర ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల కంటేచాలాతక్కువ వేతనాలకు పని చేస్తున్నామని, ప్రతి నెల వేతనాలు సక్రమంగా చెల్లించాలని,2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఇ.ఓ.లకు ఉద్యోగ భద్రత కల్పించి జీఓ నెం. ఏడు ప్రకారం వేతనాలు చెల్లించాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ :కొవ్వూరు ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయములో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కొవ్వూరు ము న్సిపల్ కమీషనరు నాగేం ద్రకుమార్ టి.జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటాలకు పూలమాల వేసి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంబించుట జరిగినది. తదుపరి గ్రంథాలయ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మ గాంధిగారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిం చుట జరిగినది. ఈ వారోత్సవాల సందర్భంగా ముఖ్య అతిధి కొవ్వూరు మున్సిపల్ కమీషనరు నాగేంద్ర కుమార్ టి. మాట్లాడుతూ విద్యకాని, విజ్ఞానం కాని ఎవరు దొంగిలించలేదని మ నం ప్రతి రోజూ చదివే కొలది విద్యా, విజ్ఞానం పెరుగుతూ ఉంటాయని అటువంటి విజ్ఞానం గ్రంథాలయానికి వచ్చి ఇక్కడ ఉన్న పుస్తకాలు చదవడం ద్వారా మరింత పెంపొం దించుకోవచ్చునని తెలియజే సారు. బాలలందరకూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలి యజేసారు. డివిజనల్ వ్యవసాయాధికారి శ్రీ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విజ్ఞాన భాండాగారల్కెన గ్రంథాలయలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, వి ద్యార్థులు తప్పని సరిగా ఏదో ఒక సమయంలో గ్రంథాలయా నికి రావడం అలవాటు చేసుకొని గ్రంథాలయంలో ఉన్న పుస్త కాలలో కొన్ని పుస్తకాల్కెన చదవాలని అన్నారు. ఎస్.ఎమ్.ఎస్.సంస్కృత పాఠశాలప్రథానోపాధ్యాయులు శ్రీ గోవర్ధనం శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రజలందరికి ఉపయోగపడే దేవాలయాలని, మనకు కావ లసిన పుస్తకాలను కంప్యూ టర్ ద్వారా చదవడం కన్నా గ్రంథాలయానికి వచ్చి మనకు నచ్చిన పుస్తకం నేరుగా పు స్తకం చదవడం వల్ల ఎంతో మానసిక వికాసం వస్తుందని, విద్యార్థులందరూ కూడా న్కైతికతతో కూడిన విద్యను అలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, పాఠకులు మరియు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు జూనియర్స్ విభాగంలో "ఏద్కెనా రాష్ట్ర చిహ్నములు", సీనియర్స్ విభాగంలో "ప్రకృతి అందాలు" అనే అంశంపై "చిత్రలేఖనం" పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధి నిర్వహణలో...

- నోడల్ అధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి
- జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శిక్షణ , పోలింగ్ మెటీరియల్ సరఫరా, రాజకీయ పార్టీల, అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిశీలన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేసేందుకు నోడల్ అధికారుల బాధ్యతలు, విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు స్పష్టం చేశారు. గురువారం ఉదయం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికలు నిర్వాహణలో అమలు చేసిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం పూర్వపు ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 21 ఎమ్ సి సి బృందాలను నియమించామన్నారు. అదే విధంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు శిక్షణ నిర్వహణకు నోడల్ అధికారి బాధ్యతలని స్పెషల్ డిప్యూటి కలెక్టరు ఎమ్. మాధురి వ్యవహరిస్తారని పేర్కొన్నారు. శిక్షణా వేదిక గుర్తింపు మరియు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని, కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుండి శిక్షణా సామగ్రి ఇతర లాజిస్టిక్‌లను సేకరించి మాస్టర్ ట్రైనీలతో ఎన్నికల సంబంధిత అధికారులందరికీ సరైన శిక్షణ అందించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సిబ్బందికి సరైన శిక్షణా, సామగ్రి పంపిణీ, శిక్షణా తరగతులకు 100 శాతం హాజరు కావాలనీ, గైర్హాజరు అయిన వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామని జెసి చిన్న రాముడు స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించే బృందాలు రాజకీయ పార్టీలు చేసిన ఖర్చుల గణన,వివిధ ప్రచార అంశాలు గుర్తించి అకౌంటింగ్, విజులన్స్, తదితర అనుబంధ నోడల్ అధికారి కి సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. ప్రతిరోజూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ప్రత్యేక వీడియో బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటికల్ సర్వైవల్ బృందాలను సమీక్షించడం ద్వారా జిల్లాలో ఎమ్ సి సి ని పకడ్బందీగా అమలు చేయడానికి జవాబుదారీతనం కలిగి విధులను నిర్వర్తించాలని జెసి చిన్న రాముడు ఆదేశించారు. మీడియా నోడల్ అధికారిగా డి పి ఆర్వో చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలు, ఎన్నికల నిర్వహణ పత్రికా ప్రకటన విడుదల తదితర అంశాలను సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన వివరాలు సంబంధింత వివరాలు ఎప్పటి కప్పుడు తెలియ చేయాలన్నారు. వ్యయ పర్యవేక్షణకు నోడల్ అధికారి బాధ్యత జిల్లా ఆడిట్ అధికారి కి విధులు బాధ్యతలు విషయములో జవాబుదారీతనం కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రకటన మరియు ఎన్నికలు పూర్తయ్యే మధ్య కాలంలో అన్ని బహిరంగ సమావేశాలు / రాజకీయ పార్టీల / సంభావ్య అభ్యర్థుల ర్యాలీల వీడియో గ్రాఫింగ్‌ని నిర్ధారించడానికి, రాజకీయ పార్టీలు చేసిన ఖర్చుల గణన, వివిధ ప్రచార అంశాలు/కార్యకలాపాల రేట్ స్థిరీకరణ లపై సిడి డివిడి లు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో కొవ్వూరు ఆర్ డి ఒ రాణి సుస్మిత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.మాధురి, జిల్లా ఆడిట్ అధికారి పద్మజారాణి, మాస్టర్ ట్రైనర్ వి.త్రినాథ్, కొవ్వూరు డి ఎల్ డి ఓ స్లివా, జిల్లా రవాణా అధికారి ఆశ్ర. సురేష్, డిఐపిఆర్‌ఓ సి హెచ్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు జనరల్‌నాలెడ్జ్ ఎంతో అవసరం

- ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు యేచూరి గురుప్రసాద్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి చదువుతోపాటు చరిత్ర, జనరల్ నాలెడ్జ్ పై దృష్టిని సారిస్తే పోటీ పరీక్షల్లో విజయానికి చేరువవుతారని, ఉన్నత స్థానాల్లో ఉన్న ఎందరో గ్రంథాలయాల్లో పుస్తక పఠనం ద్వారా వారు మరింత నాలెడ్జ్ ని పెంచుకోవడం జరిగిందని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు యేచూరి గురుప్రసాద్ అన్నారు. గ్రంథాలయ స్థానిక వారోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంథాలయం, రాజమహేంద్రవరం నందు బాలల దినోత్సవము మరియు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ సభకు డా. అరిపిరాల నారాయణ రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు యేచూరి గురుప్రసాద్ ప్రాంగణంలో గల సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాలవేసి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో అలంకరించి ఘనంగా నివాళులర్పించి వారోత్సవాలను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చిన్న తనం నుంచి చదువుకు సంబందించిన పుస్తకాలనే కాకుండా రోజు కూడా చరిత్ర ఇతర సామాజిక విషయాలు గల పుస్తకాలను చదువుతూ ఉంటే వారు చదువు పూర్తి అయ్యేసరికి కాంపిటీటివ్ పరీక్షలకు ఎక్కువ కష్టపడకుండా మంచి ఉన్నత ఉద్యోగాలను సాధించవచ్చునన్నారు.

ఈ అలవాటు చిన్నతనంనుండే అలవరచుకోవాలని తెలియచేసారు. అరిపిరాల నారాయణ రావు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాల వల్లే శ్రీ గౌతమీ గ్రంథాలయం ఎంతో అధునాతనంగా రూపుదిద్దుకొన్నదని ఇంకనూ మును ముందు మరింత అభివృద్ధిపదంలో నడిపించుటకు కృషి జరుగుతోందని తెలియచేసారు. ఈ సభలో గ్రంథాలయ అధికారి జి.శ్రీదేవి, సిబ్బంది మరియు పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ది.15.11.2024 తేదీన పుస్తక ప్రదర్శన నిర్వహించబడును.

టిటిడి సెంటర్‌లో నెహ్రూకి నివాళి

- చాచాజీ చిత్రానికి బాలలతో పుష్పాంజలి
- 76వ రిపబ్లిక్ డే రోజున
నెహ్రూ బస్ట్ సైజ్ కాంస్య ప్రతిమ
నిలపాలని పౌరసంఘం వినతి

కాకినాడ,మేజర్‌న్యూస్ : భారతతొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతి సందర్భంగా చాచా నెహ్రూకి బాలలతో పౌర సంక్షేమ సంఘం పుష్పాంజలి నిర్వహిం చింది. జంక్షన్ రోడ్డులో నెహ్రూ చిత్రాన్ని లిఖించి పుష్పాలతో అలంకరించి నివాళుల ర్పించారు. బాలలకు బహు మతులు పంపిణీ చేసారు. పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ 1964లో నెహ్రూ మరణించిన కాలంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అప్పటి స్వాతంత్ర్య సమర యోధులు జిల్లా కేంద్రంలో తొలిసారిగా బస్ట్ సైజు నెహ్రూ విగ్రహాన్ని ఇప్పటి టిటిడి సెంటర్ గా పిలుస్తున్న అప్పటి బాలాజీ చెరువు జంక్షన్‌లో ప్రతిష్ట చేసి టౌన్ రైల్వే స్టేషన్ నుండి వార్ఫ్ రోడ్ వరకు వున్న రహదారికి జవహర్ వీధిగా నామకరణం చేశారన్నారు. అప్పటి కలెక్టర్ ద్వారా ఆవిష్కరించిన అధ్యాయం నగర వారసత్వ చరిత్రకు ప్రతిష్టాత్మకమయ్యిందన్నారు.

1996లో అప్పటి ఆర్‌డివో రేఖారాణి రోడ్ విస్తరణ రీత్యా విగ్రహాన్ని తొలగించగా విస్తరణ పనులనంతరం అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ ప్రభా జోసెఫ్ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని కార్పొరేషన్ నిధులతో తయారుచేయించి పునఃప్రతిష్ట చేశారన్నారు. 2017లో స్మార్ట్ సిటీ నిధులతో ఆధునిక షెల్టర్ నిర్మాణం జరిగిందన్నారు. కారణాలు ఏమైనప్పటికీ 2021లో విగ్రహాన్ని తొలగించి వివేకానంద పార్కు జవహర్ వీధి ఆవరణలో నిలిపారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల స్మారకంగా బస్ట్ సైజ్ నెహ్రూ కాంస్యప్రతిమను ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వుండే రీతిలో పునఃప్రతిష్ట చేసేందుకు జిల్లా కలెక్టర్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి సగిలి షాన్‌మోహన్ అనుమతించాలని కోరారు.

2025 జనవరి 26న 76వ రిపబ్లిక్ డే సందర్భంగా టిటిడి సెంటర్‌లో నెహ్రూ బస్ట్ సైజ్ కాంస్య ప్రతిమను స్వాతంత్ర్య సమరయోధులకు అంకితంగా నెలకొల్పే చర్యలకు జిల్లా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, సిటీ ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వరరావు (కొండ బాబు), పంతం వేంకటేశ్వరరావు (నానాజీ), ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగూరు నారాయణ ప్రభుత్వ పరంగా పూనుకోవాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు - తహశీల్దార్ వెంకటలక్ష్మి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికే రెవెన్యూ అవగాహన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి అన్నారు. గురువారం పెద్దాపురం మండలంలోని ఆర్.బి.పట్నం పంచాయతీలో జరిగిన రీసర్వే అవగాహన సదస్సుకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడుతూ రైతుల దస్తావేజులలోను వారి భూమి మరొకరికి రికార్డు అయితే రీ సర్వేలో మార్పు చేసుకోవచ్చునన్నారు. భూముల వాస్తవ పరిస్థితులపై ప్రతీ రైతు సహకరించవలసి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ గ్రామ సభలో 74 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సామోరు, వీఆర్వో వాకాడ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

సంసిద్ స్కూల్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

అమలాపురం, మేజర్ న్యూస్ : జవహరల్ లాల్ నెహ్రూ పుట్టినరోజున అయిన నవంబర్ 14న దేశమంతా బాలల దినోత్సవం వేడుకగా నిర్వహించుకుంటారని సంసిద్ స్కూల్ ప్రిన్సిపాల్ గోన సునీత పేర్కొన్నారు. స్థానిక అనాతవరం ఓల్డ్ ప్రసిద్ధ కాలేజీ వద్ద గల సంసిద్ స్కూల్‌లో గురువారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూకు పిల్లలంతో అనుబంధం ఎక్కువని, అందుకే నెహ్రూకు 'చాచా నెహ్రూ' అనే పేరు వచ్చిందని ఆమె విద్యార్థులకు తెలిపారు. అనంతరం సంసిద్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షత జరిగిన వేడుకల్లో పాఠశాలలో చిన్నారులకు గేమ్స్ మరియు పొట్లాక్ లంచ్, చిల్డ్రన్స్ మూవీస్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంసిద్ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

"రోబోటిక్ అప్లికేషన్‌ల కోసం కస్టమ్ ఎంబెడెడ్ బోర్డ్‌ను అభివృద్ధి చేయడం"పై ఉచిత శిక్షణా కార్యక్రమం

కాకినాడ,మేజర్న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్లేస్‌మెంట్&ట్రైనింగ్ (ఐఐఐపి&టి) డైరెక్టరేట్ మరియు కోయంబత్తూర్‌లోని జీకర్స్ ఎంప్లాయిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో "రోబోటిక్ అప్లికేషన్‌ల కోసం కస్టమ్ ఎంబెడెడ్ బోర్డ్‌ను అభివృద్ధి చేయడం" అనే అంశంపై మూడు రోజుల పాటు విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా కార్యక్రమం గురువారం ఉదయం యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ప్రిన్సిపాల్ ఆఫీస్ సెమినార్ హాలునందు ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథిగా యుసిఇకె ఈసిఈ విభాగం సీనియర్ ప్రొఫెసర్ & జెఎన్‌టియుఏ మాజీ ఉపకులపతి ప్రొ. ఎస్.శ్రీనివాస కుమార్,అతిథిగాఎంపవర్‌మెంట్ ఆఫ్‌ఉమెన్&గ్రీవెన్సెస్ (ఇఓడబ్ల్యు&జి) డైరెక్టర్ ప్రొ.యు.వి.రత్నకుమారి,రీసోర్స్‌పర్సన్స్‌గా జీకర్స్ ఎంప్లాయి మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు రాజా, భువనేశ్వరిలు విచ్చేశారు. శిక్షణా కార్యక్రమానికి ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బిటి.కృష్ణ కన్వీనర్‌గా వ్యవహరిస్తుండగా ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.దుర్గా గంగారావు కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు.ఈఉచిత శిక్షణా కార్యక్రమంలో యుసిఇకె నుండి 12మంది, ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజీ నుండి 24మంది, ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ నుండి 12మంది, పైడా ఇంజనీరింగ్ కాలేజీ నుండి 12మంది విద్యార్థులు హాజరయ్యారు .ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రస్తుతం ఆదరణలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఐఓటి, డేటా సైన్స్, రోబోటిక్స్, త్రీడి ప్రింటింగ్, డ్రోన్

టెక్నాలజీ వంటికోర్సులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రపంచ సాంకేతిక రంగంలో భారతదేశం ముందంజలో ఉందని, ప్రపంచ స్థాయి కంపెనీలలో భారతీయ ఇంజనీర్‌లకు మంచి డిమాండ్ ఉందన్నారు. విద్యార్థులుఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకుని రోబోటిక్స్, ఐఓటి తదితర ఆధునిక కోర్సులలో నిష్ణాతులుగా రూపొందాలన్నారు. ఆచరణాత్మక ధోరణితో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలపైఅనుభవంసాధించాలని సూచించారు. సీనియర్ ప్రొఫెసర్ డా.ఎస్.శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు అత్యంత ముఖ్యమైన రోబోటిక్స్ సాంకేతికతను నేర్చుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఆచరణాత్మకమైన శిక్షణ ఇవ్వడం ద్వారా వారిలో నేర్చుకునే ఉత్సుకత మరింత పెంపొందుతుందన్నారు. ఇండస్ట్రీ 4.0ను దృష్టిలో ఉంచుకుని ఎంటెక్ రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులను ప్రారంభించాలని యూనివర్శిటీ అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇటువంటి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులను మరియు జీకర్స్ ఎంప్లాయిమెంట్ ప్రైవేట్‌లిమిటెడ్‌ప్రతినిధులను అభినందించారు. రీసోర్స్‌పర్సన్స్‌గా పాల్గొన్నరాజా, భువనేశ్వరిలు రోబోటిక్ అప్లికేషన్‌లను అభివృద్ధి చేయడం, ఎంబెడెడ్ బోర్డుల రూపకల్పన తదితర సాంకేతికత పద్ధతులను విద్యార్థులకు ప్రాక్టికల్ విధానంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యుసిఇకె అధ్యాపకులు, యుసిఇకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులుగా నక్కా వెంకటేశ్వరరావు

- హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఉపాధ్యాయులు

కాకినాడ రూరల్, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు గా కాకినాడ జిల్లా కాకినాడ రూరల్‌కు చెందిన నక్కా వెంకటేశ్వరరావును విజయ వాడలో కమిటీ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈయన తొండంగి మండలం, బెండపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తు న్నారు.ఈ సంఘం వ్యవస్థాపకుల్లో ఈయన ఒకరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి, బాధ్యత, భవిష్యత్తు నినాదంతో సంఘం స్థాపించడం జరిగిందని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వ బడులు పరిరక్షణ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటలో ముందు వరుసలో ఉంటామన్నారు. ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి రావడం పట్ల కాకినాడ జిల్లా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించిన గ్రంథాలయ సిబ్బంది

కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం శాఖా గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ప్రారంభము మరియు బాలల దినోత్సవము లైబ్రేరియన్ మాదేటి గోవిందరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడాయిఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా కూనవరం మండల ప్రసాద్, కూనవరం గ్రామ పంచాయతీ సురేష్,స్కూల్‌అసిస్టెంట్‌చంద్రరావు,వెంకయ్య,రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటస్వామి, గ్రామ సచివాలయం వెల్ఫేర్ సాయిలక్ష్మి , విజయ సాధన ఉపాధ్యాయులు సంధ్య లక్ష్మి, సత్యనారాయణ, గ్రంథాలయ పాఠకులు నోముల సాయి మహేష్, నోముల సత్యనారాయణ, మీసాల సత్యనారాయణ, కృష్ణార్జున రావు విద్యార్థులు పాఠకులు విచ్చేశారు ముందుగా సరస్వతీ దేవి చిత్రపటానికి ఈవోపీఆర్డి, వెంకయ్య గ్రామపంచాయతీ సురేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి లక్ష్మి వారి చేతుల మీదగా సరస్వతీ దేవి చిత్రపటానికి పూలు మాల వేసి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించితిరి ఈ విధంగా గ్రంథాలయ ప్రారంభోత్సవం చేశారు.

ఎపిఎన్‌జిజిఓ అధ్యక్షునిగా సత్యనారాయణ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం తాలూకా ఎన్‌జిజిఓ నూతన అధ్య క్షునిగా సిహెచ్.వి. సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సాయంత్రం పెద్దాపురం ఎన్‌జిజిఓ భవన్‌లో జిల్లా అధ్యక్షులు బుద్దాటి రామ్మోహనరావు ఆధ్వర్యంలో ఎన్‌జిజిఓ ఎన్నికలు నిర్వహించారు. ఎన్‌జిజిఓ నాయకులు మట్టపర్తి వెంకటేశ్వరరావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా టి.సాయిబాబు ఎన్నికయ్యారు. వీరితో పాటు పలువురిని ఎన్‌జిజిఓ అసోసియేషన్ ప్యానల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యనారాయణను, గౌరవాధ్యక్షులు సాయిబాబును, జిల్లా ఎన్‌జిజిఓ అధ్యక్షులు గుద్దాటి రామ్మోహనరావు, కార్యదర్శి పి.వెంకటరెడ్డి, సత్తిరాజు, తదితరులు అభినందించినవారిలో ఉన్నా రు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన తొటి సభ్యులకు, జిల్లా ఎన్‌జి జిఓ నాయకులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలసి అసోసి యేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణ, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

- సదస్సులో పాల్గొన్న కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
- ట్రామా కేర్, ఎమర్జెన్సీ మేనేజెంట్, సిపిఆర్, ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించిన అపోలో,సాయి సుధా హాస్పిటల్ డాక్టర్లు
- పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది

కాకినాడ, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాల నియంత్రణ మరియు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం స్థానిక పోలీసు కళ్యాణాండపం నందు కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల ఎస్.హెచ్.ఓ.లు మరియు రోడ్ సేఫ్టీ వాహన అధికారులు, సిబ్బందికి ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అపోలో హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ చటర్జీ, న్యూరో సర్జన్ డాక్టర్ రవి కిరణ్, ఎమర్జెన్సీ మెడికల్ మేనేజ్మెంట్ నిపుణులు అంజలి, సాయి సుధ హాస్పిటల్ అధినేత వాడ్రేవు రవి పాల్గొని రోడ్డు ప్రమాదాలు జరిగే సందర్భంలో క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స, గోల్డెన్ హవర్ ప్రాముఖ్యత, సిపిఆర్ విధానం తదితర అంశాలపై పోలీసు అధికారులకు ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా హాజరైన పోలీసు అధికారులు తమకున్న సందేహాలను నివృణులను అడిగి నివృత్తి చేసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో జిల్లా పోలీసు అధికారులకు అవగాహన నిమిత్తం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు తెలియజేసిన విషయాలను క్షేత్రస్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో తప్పకుండా అమలుపరచి, పాటించాలని, తద్వారా బాధితుల ప్రాణాలను కాపాడవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఎస్పీతోపాటు, కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎం.జే.వి. భాస్కర్‌రావు, కాకినాడ ఎస్డిపిఓ రఘువీర్ విష్ణు,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది మరియు అపోలో హాస్పిటల్స్ పరిపాలన అధికారి ఐ.వి.రమణ, రవాణాశాఖ అధికారిణి సభిత, నేషనల్ హైవే అధికారులు, అంబులెన్సు సర్వీస్‌లు హాజరైనారు.

పోసానిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

కొత్తపేట, మేజర్ న్యూస్ : సోషల్ మీడియాలో తెలుగుదేశం,జనసేన నాయకులును కించపరుస్తూ అసత్య ఆరోపణలు చేసిన పోసాని మురళికృష్ణపై చర్యలు తీసుకోవాలంటూ డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి కొత్తపేట పోలీస్ స్టేషన్ నందు గురువారం పిర్యాదు చేసారు.తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్,నారా లోకేష్ ల పైన సోషల్ మీడియా ద్వారా అవమానపరుస్తూ,ఆధారాలు లేకుండా వ్యక్తిగత జీవితాలపై నోటికివచ్చినట్టు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్ఠ మంట కలిసేలా కించపరిచేలా వ్యవహరించిన పోసాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పిఠాపురంలో...మద్యం షాపుల మస్కా

- పర్మిట్ రూములతో ఫుల్ బిజీ - ఉదయం 8 గంటల నుండే మద్యం అమ్మకాలు మొదలు
- రాత్రి 10 గంటలు దాటినా కొనసాగుతున్న వైనం

పిఠాపురం, మేజర్న్యూస్ : పిఠాపురంలోని మద్యం దుకాణాలు సమయపాలన పాటించకుండా..అమ్మకాలు సాగిస్తున్నారు. ఉదయం 8 గంటలకే అమ్మకాలు ప్రారంభించి రాత్రి 10:00 గంటలు దాటినా కొనసాగుతూ ఉండటంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం వ్యాపారులు ఉదయం 10 గంటలకు తెరిచి రాత్రి 10 గంటలకు మూసివేయాలి. పిఠాపురం పట్టణంలో నిబంధనలు అమలు కావడం లేదని, షాపుల వద్ద పర్మిట్ రూములు సైతం ఏర్పాటుచేసి నిబంధనను గాలికి వదిలేసారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో... గురువారం ఉదయం ఒక ఆసక్తికర సంఘటన పట్టణంలో మద్యం దుకాణం వద్ద చోటుచేసుకుంది. పట్టణంలోని ఒక మద్యం దుకాణం వద్ద సమయం కాకుండానే మద్యం అమ్మకాలు ప్రారంభించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ మద్యం దుకాణం వద్దకు చేరుకొని అమ్మకాలు నిలిపివేశారు. కొన్ని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని తమ వాహనంలో వేయడం కనిపించింది. జరిగిన ఘటనపై స్థానిక ఎక్సైజ్ స్టేషన్ హౌస్ అధికారి రఘురామరాజును వివరణ కోరగా... ఎటువంటి పరిమిట్ రూములకు అనుమతులు లేవని, మద్యం వ్యాపారులు ఉదయం 10 గంటలకు తెరిచి రాత్రి పది గంటలకు మూసివేయాలని, ఎటువంటి మద్యం బాటిళ్లను తాము స్వాధీనం చేసుకోలేదని, తమ సిబ్బంది వాటర్ ప్యాకెట్ల బస్తా వాహనంలో వేయడం అక్కడి వారు చూసి ఉంటారని సమాధానమిచ్చారు. కాగా అనుమతులు పొందిన మద్యం వ్యాపారులు నిబంధనలు పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

యర్రవరంలో ఇంటింటికి సభ్యత్వం నమోదులో టిడిపి శ్రేణులు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సభ్యత్వ నమోదులో టిడిపి శ్రేణులు చురుగ్గా పాల్గొంటున్నారు. గ్రామ టిడిపి నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకారావు,ల ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. సభ్యత్వం చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరిస్తూ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికే గ్రామంలో అధిక శాతంలో సభ్యత్వాలు నమోదు అయ్యాయని తెలుపుతూ గ్రామంలో 2000 మంది సభ్యత్వాలు చేసే దిశగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని ఈ సందర్భంగా నాయకులు బస్సా ప్రసాద్,మైరాల కనకారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎన్‌సిడి 3.0 సర్వే పరిశీలించిన డిప్యూటి డిఎం&హెచ్‌ఓ - డా.సరిత

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : ప్రభుత్వ, వైద్యశాఖ ఆదేశాల మేరకు సంక్రమిత, అసంక్రమిత (ఎన్‌సిడి) వ్యాధుల సర్వే 3.0 ద్వారా 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరి ఆరోగ్య పరిస్థితిపై సర్వే చేసి వైద్యసేవలందించడంతో పాటు 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు తొలిసారిగా కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కాకినాడ డిప్యూటి డిఎం & హెచ్‌ఓ డా.సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ కాన్సర్ పరీక్షతో పాటు ప్రతీ ఒక్కరి ఆరోగ్య పరిస్థితిపై సర్వే చేసి, పలు వైద్య సేవలు అందించడం జరుగుతుందని, తెలిపారు.

మూడు రోజుల పాటు ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, మెడికల్ ఆఫీసర్స్, ఆశా వర్కర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, దీనిలో భాగంగా ఈ నెల 14వ తేది నుంచి సర్వే చేపట్టిన దానిలో భాగంగా గ్రామంలో రోజుకు 15 నుంచి 20 ఇళ్ళకు ప్రతీ ఇంటికి వెళ్ళి ఈ కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందని, కావున వైద్య సిబ్బంఇకి ప్రజలు సహకరించాలని ఆమె సూచించారు. దీనిలో భాగంగా జగ్గంపేట, మురారి గ్రామాలలో ఎన్‌సిడి సర్వేను ఆమె పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

తలాటం హరీష్ అభినందనీయుడు

కాకినాడ, మేజర్ న్యూస్ : క్రీడాకారుల అవసరాలను ఒక క్రీడాకారుడుగా తానే ముందు గాను గుర్తించి వారికి అవసరమైన క్రీడా మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ అభినందనీయుడు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. కాకినాడ పి.ఆర్.ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ ఎడ్యూకేషన్ రూమ్‌లో హరీష్ స్పోర్ట్స్ సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసి టి.టి. రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు పట్టాభి అద్యక్షత వహించగా హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన హరీష్‌కు వ్యాయమ ఉపాధ్యాయులు పూలమాలలు పట్టు కండువా వేసి స్వాగతం పలికారు. టి.టి.రూమును తలాటం హరీష్ రిబ్బన్ కత్తిరించి ప్రారంబించి టి.టి. బోర్డును ప్రారంభించారు. ప్రారంభోత్సం సందర్భంగా కాసేపు వ్యాయమ ఉపాధ్యాయులతో కలిసి హరీష్ టి.టి. ఆడారు.
అనంతరం జరిగిన సమావేశానికి స్కూల్ పి.ఇ.టి. పట్టాబి అద్యక్షత వహించగా హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ ముఖ్యఅతిథిగా పాల్గొగాను ఎం.ఇ.ఒ.-2 రవి విశిష్ట అతిధిగ్గాను, స్కూల్ హెచ్.ఎం. ప్రేమజ్యోతి, రిటైర్డ్ ఎ.ఎస్.ఐ. వెంకటేశ్వరరావు, టి.టి. కోచ్ సింగరాజు, పి.ఆర్. డిగ్రీ కాలేజ్ పి.డి. వర్మ, కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంగ శివరామకృష్ణ గౌరవ అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అతిధులు ఎం.ఇ.ఒ.-2 రవి, రిటైర్డ్ పోలీస్ అధికారి వెంకటేశ్వరరావు, పి.డి. వర్మ, హరీష్ క్రీడా రంగానికి అందిస్తున్న సేవలను అభినందించారు. తలాటం హరీష్ మాట్లాడుతూ ఒక క్రీడాకారుడి కష్టాలు తెలిసిన తాను క్రీడాకారులకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించి వారిని ప్రోత్సహిస్తునట్లు తెలిపారు. అనంతరం వ్యాయమ ఉపాధ్యాయులు స్కూల్ హెచ్.ఎం. ప్రేమజ్యోతి హరీష్‌కు సాలువా కప్పి పూలమాలవేసి సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈకార్యక్రమంలో పి.డి. కె.శ్రీనివాస రావు, కె.నాగలింగేశ్వరరావు, వి.మాచ్చరావు, పి.శ్రీనివాస్, పి.ఇ.టి.అసోసియేషన్ నాయకులు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రెక్క ఆడితేనేగాని డొక్క ఆడని రైతులు..

-కోట్ల రూపాయలతో మైనింగ్ వ్యాపారంచేస్తున్న ఆంధ్రా మినరల్స్ ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థరైతులు భూములు అన్యాక్రాంతంగా కబ్జా..

ప్రత్తిపాడు,మేజర్న్యూస్ : ప్రత్తిపాడు మండలం ఆరెల్లాధార గ్రామంలో ఆంధ్రా మినరల్స్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆంధ్రా మినరల్స్ యార్డు వద్ద ఓ రైతు కుటుంబం ఆందోళన చేపట్టింది. తమ భూమిని ఆంధ్రా మినరల్స్ ల్యాటరైట్ కంపెనీ వార కబ్జా చేశారని ఆరోపణలు చేస్తున్నారు. తమ భూమి సరిహద్దు లో ఆంధ్రా రవాణాకి రైతు అడ్డుగా కంచె వేసారు. తమ భూమి తమకు అప్పగించాలని డిమాండ్ చేసాడు. యాజమాన్యం రైతు కుటుంబం మధ్య వాగ్వాదం నెలకొంది.

సర్వే రిపోర్టు రెవెన్యూ అధికారులు వెల్లడించాక అప్పగిస్తామని ఆంధ్రా మినరల్స్ యాజమాన్యం నెల రోజులు గడువు కోరింది. తమకు ఇప్పుడే పరిష్కారం చూపాలని రైతు కుటుంబసభ్యుల డిమాండ్ చేస్తున్నారు.

పెరవలి మండల పరిషత్ నందు జిపిడిపీ శిక్షణ తరగతులు

పెరవలి,మేజర్న్యూస్ : పెరవలి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు నవంబర్ 14వ తేదీ గురువారం మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు,పంచాయతీకంప్యూటర్ ఆపరేటర్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు, డ్వాక్రా వివోఏలకు గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక పై జిపిడిపిశిక్షణాతరగతులు నిర్వహించడం జరిగినది.

ఈ శిక్షణ తరగతులకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు డిపిఆర్సి నుంచి ప్రసంగి రాజు, డిస్ట్రిక్ లెవెల్ ఎం ఓ టి చక్రపాణి, ఎంపీడీవో సిహెచ్ వెంకటరమణ, తాసిల్దార్ డి అచ్యుతకుమారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఘంటా శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కే ఎన్ శంకర్, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ సాయిశ్రీనివాస్, మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గిరిజన వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : చాగంటి హరిశర్మ,శేషకుమారి(జడ్డంగి కరణం కుమార్తె, అల్లుడు) దంపతుల షష్టి పూర్తి ని పురస్కరించుకొనిగిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ గురువారం జరిగింది. జడ్డంగి పంచాయతీకి చెంది చిన్నయ్యపాలెం గ్రామంలో జడ్డంగి కరణంకుమారుడు తెలుగుదేశం నాయకులు,బూత్ ఇన్చార్జి కాళ్ళకూరి సుందరం ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.గిరిజన వృద్ధులకు 100 దుప్పట్లుపంపిణీ చేశారు. అక్క,బావ షష్టి పూర్తి సందర్భంగా వృద్ధులకు ఈ చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం అనందడాయకమని సుందరం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావ్, వాసంశెట్టి గంగాధర్,మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, చెక్కా పండుబాబు, సాగిన చిన్నమ్ములు,రేలంగి శ్రీను,చిన్నోడు, మల్లి,చిన్నాలమ్మ,లక్ష్మి, కోపూరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బోధన మెళకువలపై ఒకరోజు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

కాకినాడ,మేజర్న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎఫ్‌డిసి) మరియు ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్&టెక్నాలజీ (ఐఎస్‌టి)ల సంయుక్త ఆధ్వర్యంలో ఐఎస్‌టి సెమినార్ హాలు నందు ది.14.11.2024 గురువారం ఉదయం "ఉన్నత విద్యాసంస్థలలో అధ్యాపకులు బోధనలో ఎలా రాణించాలి" అను అంశంపై ఒకరోజు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపి) నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు,ఐఎస్‌టి డైరెక్టర్ ప్రొ.కె.రాము, రీసోర్స్‌పర్సన్‌గా బెంగుళూర్‌లోని జేవియర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రీసెర్చ్ డీన్ ప్రొ.ఎన్ఎంకె. భట్టా విచ్చేశారు. ఎఫ్‌డిపి ప్రోగ్రామ్‌కు ఐఎస్‌టిలోని స్కూల్ ఆఫ్ స్పేషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎస్ఐటి) విభాగాధిపతి ప్రొ. కె.పద్మకుమారి కన్వీనర్‌గా వ్యవహరించగా ఎస్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ విజికె.కశ్యప్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

ఈసందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి. మురళీ కృష్ణ మాట్లాడుతూ తరగతి గదిలో మొదటి విద్యార్థి మంచి అధ్యాపకులు అని, ప్రతీ వ్యక్తి జీవితకాలపు విద్యార్థి అన్నారు. గొప్ప అధ్యాపకులు ఒక మహా వృక్షం వంటి వారని, వారు తమ జ్ఞానాన్ని విద్యార్థులకు అందించినపుడే ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. తరగతి

గది కూడా ఒక స్మశానమేనని, ఇక్కడ అజ్ఞానాన్ని ఖననం చేయడం జరుగుతుందన్నారు. మనకు ఏదైనా ఒక అంశంపై పూర్తి అవగాహన ఉన్నప్పుడే తరగతిగదిలోని విద్యార్థులకు సరైనపద్ధతిలో బోధించవచ్చు నన్నారు. అభ్యసన అనేది నిరంతర ప్రక్రియ అని, మారుతున్న కాలానికి అనుగుణంగా అధ్యాపకులు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల ద్వారా ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ ఎఫ్‌డిపి ద్వారా అధ్యాపకులు తమ బోధన యొక్క ప్రస్తుత స్థాయిని అర్థం చేసుకోవచ్చునన్నారు.

రీసోర్స్‌పర్సన్ ప్రొ.ఎన్.ఎం.కె.భట్టా మాట్లాడుతూ అధ్యాపకులు తమబోధనాసామర్థ్యాలను పెంపొందించుకు నేందుకు స్వీయ అంచనా సాధనాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఉన్నత విద్యలో మారుతున్న బోధనా పద్ధతులకు అనుగుణంగా డిజిటల్ పరివర్తనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు హాజరయ్యే అధ్యాపకులు సరిగా నేర్చుకోకపోతే విద్యార్థులకు బోధించడంలో విఫలమవుతారన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకుని అధ్యాపకులు బోధనలో రాణించేందుకు గాను ఎఫ్‌డిపిను ప్రాక్టికల్ సెషన్‌గా రూపకల్పన చేయడంతోపాటు అధ్యాపకులు అందరితో ఇంటరాక్ట్ అయ్యేలా చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యుసిఇకె, ఐఎస్‌టి, ఎస్ఎంఎస్ మరియు అనుబంధ కళాశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో, డిటి వినతి పత్రం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో, డి టిలకు గురువారం 108 సిబ్బంది వినతి పత్రాలు అంద చేశారు. 108ని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలని, చాలీ చాలని జీతాలతో పని చేస్తున్న తమకు వేతనాలుపెంచాలని,ఇంక్రిమెంట్,,ఏరియల్స్,ఇ ఎల్ సొమ్ములు, అరబిందో ఇవ్వవల్సిన బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, రోజుకు 8 గంటలు పని చేసేలా చర్యలు చేపట్టాలని, అంతర్జిల్లా బదిలీలు నిలిపి వేయాలని, మరణించిన ఉద్యోగులకు 20 లక్షల బీమా కల్పించాలని, పిఎఫ్ యాజమాన్య వాట యాజమాన్య%శీ% నుండి వసూలు చేయాలని, గతంలోటిడిపి గవర్నమెంట్ జి ఓ ఎం ఎస్ 49 ద్వారా నెలకు 4000 చెల్లించేదని దానిని తిరిగి పునరుద్ధరించి నెలకి 8,000 చెల్లించాలని, తెలంగాణ గవర్నమెంట్ మాధురి గానే ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాల్లో వెయిటేజ్ ఇవ్వాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిఅంద జేశారు. ఈనెల 11న,108రాష్ట్ర కమిటీ ఉద్యోగుల సమస్యలు తీర్చాలని అరబిందో నిర్వహణ సంస్థ, ప్రభుత్వానికి, లేబర్ కమిషన్ కి విజయవాడలో సమ్మే నోటీస్ అంద చేయడం జరిగిందని ఆ సమస్యలు తీర్చని పక్షంలో ఈ నెల 25 తర్వాత ప్రత్యక్ష సమ్మెల్లోకి దిగడం జరుగుతుందని విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఉన్నారు.

లోక్‌అదాలత్‌లో పెండింగ్ కేసులన్నీ పరిష్కారం అయ్యేలా చర్యలు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. ప్రకాష్‌బాబు లు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లోని పోలీసు అధికార్లతో, రాజమహేంద్రవరం పరిధిలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత మాట్లాడుతూ డిసెంబర్ 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు అధిక మొత్తంలో సివిల్ కేసులు, రాజీయోగ్యమైన క్రిమినల్ కేసులు, మోటారు వాహనాల యాక్సిడెంట్, చెక్ బౌన్స్ కేసులు, రాజీ పడదగిన అన్ని ఇతర కేసులను గుర్తించి వాటిని అధిక సంఖ్యలో పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు.

ఈ సమావేశాలలో తూర్పు గోదావరి జిల్లా అదనపు ఎస్.పి. ఏ.వి.సుబ్బరాజు , కాకినాడ జిల్లా అధనపు ఎస్.పి. ఎమ్.జె.వి. భాస్కర్ రావు, రామచంద్రాపురం సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసర్ బి.రామ కృష్ణ , రాజమహేంద్రవరం పరిధిలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ,ట్రాఫిక్ పోలీసు అధికార్లు పాల్గొన్నారు

ఫిర్యాదు నమోదు కోసం జిల్లాలో స్థాయిలో

1800-425-540, కొవ్వూరు డివిజన్ పరిధిలో 08812 - 231488 నెంబర్లు

- పందలపర్రు, జీడిగుంట రిచ్ పాయింట్స్ తనిఖీ చేసిన కలెక్టర్ ప్రశాంతి
- డిసిల్టేషన్ పాయింట్స్ వద్ద మెట్రిక్ టన్ను ఇసుక ఖర్చు రూ.229 లు కలెక్టర్
- టన్ను ఇసుక ధర పందలపర్రు రూ.104.42 , జీడిగుంట రూ.81.32 లు - ఆర్డీవో రాణి సుస్మిత

నిడదవోలు, మేజర్ న్యూస్ : ఇసుక ర్యాంపు వద్ద లోడింగ్ చార్జీల విషయంలో మార్గదర్శకాల ప్రకారం వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.గురువారం సాయంత్రం పందలపర్రు, జీడిగుంట రిచ్ పాయింట్స్ తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడి వినియోగదారులు, రవాణా చేసే వాహనాదారులతో సంభాషించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉచిత ఇసుక సరఫరా విధానం లో అధిక మొత్తంలో ఖర్చులు వసూళ్లు పై, ఆటంకాలు కల్పించడంపై ఫిర్యాదులువిస్తున్నాయని పేర్కొన్నారు. వినియోగ దారులు, లారీ డ్రైవర్లు ఇచ్చిన ఫిర్యాదుల , సామాజిక మాధ్యమాల్లో కథనాలు నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని అంచనా వేసేందుకు రావడం జరిగిందన్నారు.రికార్డునిర్వహణా సామర్థ్యంమరింతసమర్థవంతంగా నిర్వహించా మన్నారు. ఈసందర్భంగా అక్కడి లాగ్ బుక్, ఇతర రికార్డులను పరిశీలించడం జరిగింది. రీచ్ పాయింట్స్ వద్ద విధుల్లో ఉండే అధికారులు, సిబ్బంది ఇసుక సరఫరా విధానం లో అత్యంత పారదర్శకత తో వ్యవహరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న డి సిల్టేషన్ పాయింట్స్ వద్ద టన్ను ఇసుక ఖర్చు కింద రూ.229 మేర నిర్ణయించడం జరిగిందన్నారు. పందలపర్రు రూ.104.42 లు , జీడిగుంట రూ.81.32లుగా ఓపెన్ రిచ్ వద్ద టన్ను ఇసుకకు ధర నిర్ణయించామని పేర్కొన్నారు. కలెక్టరు వెంట ఆర్డీవో రాణి సుస్మిత, తహసిల్దార్ బి. నాగరాజు నాయక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా వైకుంఠ చతుర్దశి పూజలు

కాకినాడ, మేజర్ న్యూస్ : వైకుంఠ చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని కాకినాడ సత్యప్రమోద వనంలో కార్తీక వన సమారాధన మరియు ధాత్రి హోమ విశేష కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత మాధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ హోమ మంటప ఆహ్వాన కార్యక్రమం జరిపించారు. ఉసిరి చెట్టు క్రింద సాలిగ్రామ దేవతారాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాస విశిష్టతను ఆధ్యాత్మికవేత్త డాక్టర్ యాతగిరి పరశురామ్ వివరించారు. కార్తీక మాసంలో నిర్వహించే ప్రతీ కార్యక్రమం విశేషమైన ఫలితాన్ని అందిస్తున్న అన్నారు. కార్తీకమాస ప్రాతఃకాల స్నానము శుక్రవారం పౌర్ణమితో పరిసమార్థమవుతుందన్నారు. కార్తీక దామోదర విషయాలను ఆయన వివరించారు ఉసిరి చెట్టుకి నూతన వస్త్రాలతో అలంకరింపజేశారు. అందరూ దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో కార్తీక దామోదర ప్రార్థన చేశారు. సంజీవ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా వైకుంఠ చతుర్దశి విశేష పూజలను సత్యప్రమోద వనములో నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్తీకమాసంసందర్భంగా గురువులైన సత్యాత్మ తీర్థస్వామీజీ అనుగ్రహంతో ధాత్రి పూజలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో గోపిక ప్రసాద్,డాక్టర్ సుసర్ల వెంకటరమణ, సుసర్ల చలపతి, ఉదయగిరి శేషగిరిరావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్రీ ఆదిత్య కాన్సెప్ట్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలంలోని తోటపల్లి గ్రామంలో బాలల దినోత్సవ సందర్భంగా గురువారం శ్రీ ఆదిత్య పాఠశాలలో పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పిల్లల్లో ఉన్న సామాజిక విలువలను వెలికితీయడం కోసం పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య పాఠశాల కరెస్పాండెంట్ వెంకట్ మాట్లాడుతూ మన భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మనమందరం బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈయన ఒక ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు అని, ప్రముఖ రాజకీయ నాయకుడు అని, అతను పిల్లలతో చాలా సన్నిహితంగా ఉండేవాడు అని, అందుకే పిల్లలు కూడా ఆయనను ఇష్టపడి చాచా నెహ్రూ అని పిలిచేవారు అని, పిల్లలలోనే దేశ భవిష్యత్తు ఉందని, అందుకే వారిని బాగా తీర్చిదిద్దాలని, వారినీ బాగా చదివించాలని అభిప్రాయపడ్డారు.

అంతేకాకుండా నేటి బాలలే రేపటి పౌరులని ఆయన తెలియజేశారు. పిల్లల పట్ల ఆయన చూపిన ప్రేమ ప్రత్యేక చొరవ కాబట్టి మనం నవంబర్ 14న ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వారి నైపుణ్యానికి వారికి ఆటల పోటీలతో పాటు గెలుపొందిన ప్రతి విద్యార్థినికి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం చైతన్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

కానూరు పిహెచ్సి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

పెరవలి, మేజర్న్యూస్ : అందరికి క్యాన్సర్ పరీక్షలు అనే కార్యక్రమం లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో నవంబర్ 14వ తేదీగురువారం వైద్యాధికారులు డాక్టర్ పి. తేజశ్రీ మరియు డాక్టర్ కే. హేమరాజు ఆధ్వర్యంలో పీహెచ్సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఎన్సిడి 3లో భాగంగా ఈ పరీక్షల్లో హైపర్టెన్షన్, షుగర్, క్యాన్సర్ లకు సంబంధించి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా సిబ్బంది అందరు ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ప్రతీ గృహములను సందర్శించి 18 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరికి ఉచితముగా వైద్య పరీక్షలు చేసి వారికీ అవగాహన కలిగించినారు మరియు నడుపల్లి గ్రామ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ నందు జరిగిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నందు అక్కడకు వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు చేసి క్యాన్సర్ వ్యాధి యొక్క లక్షణాలు మరియు చికిత్స గురించి అవగాహన కలిగించినారు. ఈ సర్వేలో భాగంగా రోజుకి ఒక్కొక్క గ్రామంలో ఐదు ఇళ్లల్లో 18 సంవత్సరాలు దాటిన వారికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే సంబంధిత వైద్యాధికారుల వద్దకు పంపడం జరుగుతుందని డాక్టర్ హేమరాజు, డాక్టర్ తేజశ్రీ తెలియజేశారు. ప్రతి గ్రామంలో 18 సంవత్సరాలు దాటిన వారు ప్రతి ఒక్కరూ కవర్ అయ్యేవరకు ఈ పరీక్షలు కొనసాగుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలోవైద్యాధికారులు డాక్టర్ పి. తేజశ్రీ, డాక్టర్ కె.హేమరాజు మరియు సూపెరవైజర్స్ జీ. సత్యేంద్రకుమార్, ఏంపిహెచ్ఈఓ, ఏం.రాజసులోచన. పిహెచ్ఎన్, కె.వి.నాగేశ్వరావు, ఏంపిహెచ్ ఎన్, బి. విజయలక్ష్మి,హెచ్.వి మరియు సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్ లు, ఆశాలు పాల్గొన్నారు.

ఎన్‌సిడిసిడి 3.0 సర్వే -సార్వత్రిక జనాభా ఆధారిత ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభం

- డిఎంహెచ్ఒ డా.వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : జిల్లాలో ప్రతి వయోజనుడికి ప్రధాన రోగాలకు స్క్రీనింగ్ చేయడం, ముందుగానే రోగ నిర్ధారణ చేసి చికిత్స చేయడం ద్వారా అనేక కుటుంబాలు ఆరోగ్యంగా జీవించవచ్చునానని డిఎంహెచ్ ఒ డా.కె.వెంకటేశ్వరావు అన్నారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. కె. వెంకటేశ్వరరావు, ఇతర కార్యక్రమాధికారులు %చీజణజణ% 3.0 సర్వే ను సార్వత్రిక జనాభా ఆధారిత ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమాన్ని పిహెచ్సి రాజానగరం పరిధిలో కొండగుంటూరు గ్రామాల్లో అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిడిసిడి 3.0 సర్వే యొక్క ప్రాధాన్యత, ప్రజలందరూ వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వ అమలు చేస్తుందని ఈ అవకాశాన్ని అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ప్రతి వయోజనుడికి ప్రధాన రోగాలకు స్క్రీనింగ్ చేయడం. ముందుగానే రోగ నిర్ధారణ చేసి చికిత్స చేయడం ద్వారా అనేక కుటుంబాలు ఆరోగ్యంగా జీవించవచ్చునాన్నారు. ఆయా ఆరోగ్య బృందాలు వారి ఇళ్లకు వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని మరియు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ సర్వేలో భాగంగా బృందాలు క్షేత్ర స్థాయిలో డిజిటల్ అప్లికేషన్లను ఉపయోగించి బయోమెట్రిక్, ఓటీపీ ధృవీకరణతో ఆరోగ్య సమాచారాన్ని సురక్షితంగా నమోదు చేస్తారాణి, అత్యధిక రిస్క్‌లో ఉన్న వ్యక్తులకు తదుపరి శ్రద్ధ వహిస్తారని, అధునాతన చికిత్స అవసరం ఉన్నవారిని గ్రీన్ ఛానల్ ద్వారా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఏరియా హాస్పిటల్స్ , మరియు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్ కి తక్షణ సేవలు అందించేందుకు పంపించబడుతుందన్నారు. ఈ సర్వే 8-10 నెలల్లో పూర్తవుతుందని అంచనావేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కేవలం వ్యాధులను గుర్తించడానికే కాకుండా ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికీ చెల్లుబాటు అవుతుందన్నారు. ఈ ముఖ్యమైన ఆరోగ్య కార్యక్రమం 18 సంవత్సరాలు పైబడ్డ ప్రతి ఒక్కరిని గుండె జబ్బులు, మధుమేహం, నోటి, స్థన, మరియు గర్భాశయ క్యాన్సర్ల వంటి అనారోగ్యాలకు స్క్రీన్ చేయడం ద్వారా వారిలో ఉన్న రిస్క్ ను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించడమే లక్ష్యం అన్నారు.

-ఎన్సీడీసీడీ 3.0 సర్వే యొక్క ప్రాముఖ్యత:- ఎన్సీడీసీడీ 3.0 సర్వే అనేది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకమైన కార్యక్రమం, ఎందుకంటే ప్రస్తుతం రోగనిరోధక వ్యాధులు ఎక్కువగా పెరుగుతున్నాయి. ముందుగానే ప్రమాదాలు గుర్తించడం ద్వారా, తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు మరియు దీర్ఘకాలిక రోగాల భారం కుటుంబాలపై తగ్గించవచ్చు. ఈ కార్యక్రమంలో 512 ప్రత్యేక బృందాలు, జిల్లా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య సర్వే నిర్వహించి, అవసరమైన వారిని అధునాతన చికిత్స కేంద్రాలకు పంపించడం ద్వారా అందుబాటులోకి తేలికగా చికిత్స అందించబడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర, ఏపిడేమియాలజిస్ట్ సుధీర్ , డాక్టర్ షమ్మీ కుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ రాంభాస్కర్ హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు ,ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విజయ గణపతి అయ్యప్ప సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

గండేపల్లి,మేజర్న్యూస్ : జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం సుబ్బయ్యమ్మపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ గణపతి అయ్యప్ప సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. అనంతరం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్. అన్నదాన కార్యక్రమం వద్ద కలుసుకున్న తుమ్మలపల్లి రమేష్ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు.ఈ కార్యక్రమంలో మేడిపోయిన శ్రీను, సింగిరెడ్డి రాందీపు, టిడిపి నాయకులు పోతిన మోహన్ రావు, కందుల చిట్టిబాబు, టిడిపి యువ నాయకులు జాస్తి వసంత్,సత్తి సోమరాజు, మాదారపు వీరబాబు, సూరపరెడ్డి నరేష్, రాజనాల శ్రీను ఇతరులు పాల్గొన్నారు.

లేఔట్‌ను పరిశీలించిన హౌసింగ్ పీడీ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గల సూరంపాలెం లేఔట్ ను గురువారం కాకినాడ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ వి వి సత్యనారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరితగతిన గృహనిర్మాణాలను చేపట్టాలని, అలాగే మార్చి 31 తేదీలోపు గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఆయన వెంట హౌసింగ్ ఈఈ కె.వి.ఆర్ గుప్తా, డి ఈ సువర్ణ రాజు, ఏఇ ఒగ్గు శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్,శ్రీరాములు. సీఎంఎం బ్రమరాంబ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.